భవిష్యత్తు కోసమే భూ రీసర్వే

◆ప్రజలు సహకరిస్తే గడువులోగా పూర్తి
◆అనంత జిల్లా భూ రికార్డులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు డివిఎస్ఎన్. కిషోర్‌బాబు

రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు- భూ రక్ష పథకం కింద ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే ఎంతో ఉపయోగకరం. భూ రీసర్వే పూర్తయితే ఈతరంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ దీనికి సహకరిస్తే గడువులోకి సర్వే పూర్తి చేసేందుకు వీలుటుంది'. అని అనంతపురం జిల్లా భూ రికార్డులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు డివిఎస్ఎన్.కిశోర్‌బాబు తెలిపారు. ప్రజాశక్తికి ముఖాముఖిలో పలు విషయాలను ఆయన పంచుకున్నారు.

డివిఎస్ఎన్.కిశోర్‌బాబు

ప్ర: జిల్లాలో భూ రీసర్వే ఎలా జరుగుతోంది

డిఎల్ఎస్ ఎడి : తొలుత పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాలో ప్రారంభమైన భూ రీసర్వే విజయవంతంగా సాగుతోంది. 2022, నవంబర్ 25 నుంచి భూ రీసర్వే ప్రారంభమైంది. 41 గ్రామాల్లో పూర్తి చేశాం. ఈ గ్రామాల్లో కొత్త భూ రికార్డులు తయారు అయ్యాయి. మ్యాన్ పవర్‌తో పాటు యంత్రాలను ఉపయోగించి వేగవంతంగా భూ రీసర్వే జరుగుతోంది. హెలిక్యాప్టర్ ద్వారా రోజుకు 200 కిలోమీటర్‌ల మేర ఆల్ రెక్టిఫైడ్ ఇమేజెష్ (ఓఆర్ఎస్) ద్వారా భూ రీ సర్వే నమోదు చేస్తున్నారు. ప్రత్యేక విమానాల్లో డ్రోన్‌ల సహాయంతో సర్వే జరుగుతోంది. త్వరలోనే భూ రీసర్వే పూర్తి చేయబోతున్నాం.

ప్ర: జిల్లాలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, రీ సర్వే ఎలా జరుగుతోంది.?

ఎడి : జిల్లాలో 503 గ్రామాల్లో భూ రీసర్వే చేయాల్సి ఉంది. 10 వేల ఎస్‌కెఎం భూమి సర్వే చేయాలి. ఇప్పటికే 61 గ్రామాల్లో ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్ (ఓఆర్ఎస్) పూర్తయింది. 16 గ్రామాల్లో కూడా పూర్తవుతున్నాయి. గ్రౌండ్ వ్యాలిడేషన్ చేసి విలేజ్ సర్వేయర్, విఆర్ఓ, తహశీల్దార్ లాగిన్, జిల్లా జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో పూర్తి చేసిన తరువాత 13 నోటిఫికేషన్ ఇస్తారు. ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.

ప్ర: భూ రీసర్వే పూర్తయితే సమస్యలు రావంటారా.?

ఎడి : భూ రీసర్వే జరిగిన తరువాత భూమిపై 100 శాతం సమస్యలు రావు. గంటల వ్యవధిలో పరిష్కారం చూపడుతుంది. సర్వే అంటే భయపడే పరిస్థితి ఉండదు. ఒక్కసారి రికార్డులు పక్కాగా ఉంటే మార్పు చేయడానికి వీలు లేదు. గతంలో మాదిరిగా హద్దులు చెరిపేస్తే మారిపోతుందనుకునేవి భ్రమలుగా మిగిలిపోతాయి. క్యూఆర్ కోడ్ ద్వారా పక్కా రీ సర్వే జరిగుతుంది. ఒక్క సారి రీ సర్వే జరిగిందంటే ఆ భూమి రికార్డులు పదిలంగా నిలుస్తాయి. మ్యూటేషన్‌లు, ఇలా ఎన్ని సార్లు భూములు బదలాయించినా రికార్డులు మాత్రం తారుమారు అయ్యే ఆస్కారం ఉండదు.

ప్ర: సిబ్బంది సమస్య ఉందా.?

ఎడి : భూ రికార్డులు సర్వే శాఖలో గతంలో సిబ్బంది కొరత ఉండేది. ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థ తీసుకొచ్చిన తరువాత ప్రతి సచివాలయానికి ఒక సర్వేయర్ అందుబాటులో వచ్చారు. అర్జీ వచ్చిందంటే ఆ గ్రామ సచివాలయ సర్వేయర్ వెళ్లి కొలతలు వేసి నిజాలను ప్రకటించే పరిస్థితి ఉంది. భూ రీ సర్వేకు ప్రత్యేకంగా డిప్యూటీ తహశీల్దార్‌లనూ నియమించారు.

ప్ర: సర్వే చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనా.?

ఎడి: సాగుదారులు, భూ యజమాని తన భూమిని కొలవాలన్నా, స్థలం చూపించాలన్నా అర్జీ పెట్టుకోవాలి. ప్రభుత్వానికి నేరుగా డిడి, చలానా రూపంలో రూ.వెయ్యి, రూ.2 వేల భూమి కొలతల మేర చలానా చెల్లించాల్సి ఉంటుంది. ఇది మినహా సర్వేయర్‌లకు అదనంగా ఎలాంటి డబ్బులూ ఇవ్వాల్సిన అవసరం లేదు.

ప్ర:రీ సర్వే సమయంలో రైతుల నుంచి సమస్యలు వస్తున్నాయా.?

ప్ర:భూ రీసర్వే చేయడాన్ని రైతులు స్వాగతిస్తున్నారు. అక్కడక్కడ కొందరు రైతులు తమ రికార్డుల్లో ఉన్నంత మేరకు భూములు రీ సర్వే చేసి తమ పేర్లపై నమోదు చేయాలని అంటున్నారు. అయితే అలా చేయలేం. వారు ఎంత అనుభవిస్తున్నారో ఆ భూమి వరకే రీ సర్వే చేసి వారి పేరుతో రికార్డుల్లో పొందుపరచగలం. రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలించిన తరువాతే రికార్డులు తయారు అవుతాయి. దీనిపై రైతులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదు. సెంటు స్థలం నుంచి వందల ఎకరాల వరకు ఎంత భూమి ఉంటే అంత వరకే రికార్డులు తయారు అవుతాయి.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు

పెరుగుతున్న మద్దతు



◆ప్రచారంలోనూ విశేష స్పందన

◆స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న సంఘాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో మండలి ఎన్నికల పోరు వేడిగా కొనసాగుతోంది. ఆయా పార్టీలు గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. గెలుపు కోసం ప్రధాన పార్టీలు కోట్లాది రూపాయల డబ్బులను వెదజల్లుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిడిఎఫ్ అభ్యర్థులు ప్రజా మద్దతుతో స్వచ్ఛమైన ఎన్నికల ప్రచారాన్ని చేస్తూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల మద్దతు పొందుతున్నారు. నిజాయితీ, నిబద్ధతో ఓటు అభ్యర్థిస్తున్న ప్రోగ్రసివ్ డెమోక్రటివ్ ఫ్రంట్(పిడిఎఫ్) అభ్యర్థులకు రోజురోజకూ మద్దతు పెరుగుతోంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గానికి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి కత్తి నరసింహారెడ్డిలు పిడిఎఫ్ అభ్యర్థులు బరిలో దిగారు. ఈ ఇద్దరికీ ఉమ్మడి జిల్లాలో రోజురోజకు మద్దతు పెరుగుతుండడం ప్రధాన పార్టీల్లోనూ చర్చనీయాంశంగా మారింది. మండలి ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీ అభ్యర్థులకు ధీటుగా పిడిఎఫ్ అభ్యర్థుల ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ ప్రచారాల్లోనూ విశేషమైన స్పందన ఇద్దరికీ కనిపిస్తోంది. ఎక్కడికెళ్లినా వారిద్దరికే మద్దతునిస్తామని బాహాటంగానే ఓటర్లు ప్రకటిస్తున్నారు.

198 సంఘాలు మద్దతు

పిడిఎఫ్ అభ్యర్థులకు పెద్దఎత్తున ప్రజా సంఘాల మద్దతు లభిస్తోంది. సిఐటియు, ఎఐటియుసి, ఎస్టీయు, యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఐద్వా, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, జెవివి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర మొత్తం 198 సంఘాలు మద్దతును ప్రకటించాయి. అదే విధంగా సిపిఎం, సిపిఐలతోపాటు, కాంగ్రెస్, జనసేన పార్టీలూ పిడిఎఫ్ అభ్యర్థులకు ముద్దతు తెలిపాయి. మద్దతు తెలుపడమే కాకుండా స్వచ్ఛందంగానూ ఎక్కడిక్కడ ప్రచారాలు అభ్యర్థుల విజయం కోసం చేస్తూపోతున్నారు. ఇంత పెద్దఎత్తున సంఘాల మద్దతు ఇప్పుడు బరిలోనున్న ఏ అభ్యర్థులకు లేవనే చెప్పాలి.

ప్రధాన పార్టీ అభ్యర్థులు దీటుగా ప్రచారాలు

ఎన్నికల్లో పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 42 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఉపాధ్యాయ స్థానం నుంచి 12 మంది పోటీలో ఉన్నారు. వీరిలో వైసిపి, టిడిపి, బిజెపి తరుపున అభ్యర్థులు బరిలో ఉండగా ప్రజా సంఘాల మద్దతుతో పిడిఎఫ్ అభ్యర్థులుగా పట్టభద్రులకు పోతుల నాగరాజు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి కత్తి నరసింహారెడ్డి బరిలో నిలిచారు. ఈ ఇద్దరు పై మూడు ప్రధానపార్టీల అభ్యర్థులకు దీటుగా ప్రచారం చేయడమే కాకుండా ప్రజాభిమానం పొందడంలో వారి కంటే ముందంజలో ఉండటం విశేషం.

ప్రధాన సమస్యలపై గళమెత్తుతూ...

రాయలసీమ పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు, ఉపాధి తదితర ప్రధాన సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలపై పిడిఎఫ్ అభ్యర్థులు ఇద్దరూ ప్రచారంలో తమ గళాన్ని వినిపిస్తున్నారు. ఈ సమస్యలపై మండలిలో ప్రజా గొంతుకను వినిపిస్తామని కుండబద్దలు కొట్టి చెబుతున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులు ప్రజా గొంతుకలుగా ముందునుంచి ఉంటున్నారని గుర్తు చేస్తున్నారు. తామూ అదే బాటలో పయనించి ఇక్కడి సమస్యలపై మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెబుతున్నారు. దశాబ్ధా కాలంగా అధికారం అనుభవించిన పార్టీల నేతలు ఈ సమస్యలను ఏనాడూ పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఇదే విషయాన్ని ఓటర్లు సైతం చెబుతున్నారు. పిడిఎఫ్ అభ్యర్థులకు ప్రస్తుతం వస్తున్న ఆదరణ చూస్తే ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తారని విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు, రాజకీయ ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణిని వినిపించే నాయకులను గెలిపించుకుందాం

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయకార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి కదిరి టౌన్

సిపిఎం, సిపిఐ బలపరిచిన పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని అన్ని సంఘాల మద్దతుతో గెలిపించుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం కదిరి పట్టణంలోని ఎన్జీవో హోంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో సమావేశమై మండలి ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను కట్టబెడుతోందని విమర్శించారు. రాష్ట్రంలో నాలుగు ప్రధాన రైల్వేస్టేషన్లను ప్రయివేటుకు అప్పజెప్పాలని చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల ఎన్నికలలో ఎలాగైనా అడ్డదారుల లో గెలవాలని చూస్తోందని వైసిపి ఆలోచన విధానాన్ని ప్రజాస్వామ్యవాదులు ఏకమై పోరాడి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉందని మూడున్నర లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉపాధ్యాయుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహించ లేదని ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా, శాసనమండలిలో ప్రజా గొంతుక వినిపించాలన్నా పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం

పీడీఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా విస్తృత ప్రచారం

జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు జివిఎల్. నరసింహులు, జగన్మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జాన్, ముస్తాక్, రామ్మోహన్, రైతు సంఘం, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా సిఐటియు కార్యదర్శి ఇఎస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివార ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బైపాస్ రోడ్, మెయిన్ రోడ్, టీచర్స్ కాలనీలో ప్రచారం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి బ్యాల్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా మండలం పరిధి లోని సిరివరం, కంచిసముద్రం గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. సమస్యలపై పోరాడే వారిని శాసనమండలికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, మండల నాయకులు కృష్ణమూర్తి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి, తదితరులు

క్లబ్ మాజీ అధ్యక్షులు గోసే రాధాక్రిష్ణకు సర్టిఫికెట్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్

లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

దేశవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని, ధర్మవరంలో కూడా మరింత సేవలను విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ గవర్నర్ రామచంద్ర ప్రకాశరావు పిలుపు నిచ్చారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ ధర్మవరం పర్యటనలో భాగంగా లయన్స్ కంటి ఆస్పత్రికి ఆదివారం వచ్చారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటుచేసుకుని స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధిలతో గవర్నర్ పలు అంశాలు, సేవలపై చర్చించుకుని భవిష్యత్తు కార్యాచరణ చేపట్టారు. లయన్స్ క్లబ్ ఫౌండర్ పిట్టా వెంకటస్వామి సేవలను ప్రశంసిం చారు. అదేవిధంగా క్లబ్ మాజీ అధ్యక్షుడు గోసేరాధాక్రిష్ణ ఇంటర్నేషనల్ పౌండేషన్ లయన్స్‌కు వెయ్యి డాలర్లు విరాళంగా ఇచ్చిన సందర్భంగా ఆయనకు మెమెంటో, సర్టిపికెట్‌తో పాటు బంగారు లయన్ డాలర్‌ను గవర్నర్ బహుకరించారు. అనంతరం ఎన్విరాన్మెంట్, డయాబెటీస్, క్యాన్సర్లపై అవగాహన సదస్సు తదితర కార్యక్రమాలను చేపట్టాలని గవర్నర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ సుబ్రమణ్యం, కోశాధికారి కృష్ణమూర్తి, అడిషనల్ కోశాధికారి చంద్రమోహన్, ధర్మవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చందానాగరాజు, సభ్యులు ఉట్టిశివప్రసాద్, మెటికల కుళ్లాయప్ప, గూడూరు వేణుగోపాల్, నరసింహులు, టీచర్ వేణుగోపాల్, పిఇటిలు రమేశ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లేపాక్షి : మండలం పరిధిలోని చోళసముద్రం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 వ సంవత్సరం లో పదవ తరగతి చదువుకొన్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో సమావేశమయ్యారు. చదువుకున్న రోజులలో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేయాలని సమావేశంలో తీర్మానించుకున్నారు.

సైకిల్‌ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

ఆరోగ్య సూత్రాలు పాటించండి : కలెక్టర్

పుట్టపర్తి రూరల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యసూత్రాలు పాటించాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీని కలెక్టర్ బసంత్ కుమార్, జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం ఉదయం గణేష్ సర్కిల్ వద్ద కలెక్టర్ బసంత్ కుమార్ ర్యాలీని ప్రారంభించారు. ఆరోగ్య మహిళ, ఆరోగ్య ఇండియా, సైకిల్ తొక్కండి ఆరోగ్యంగా ఉండండి, మన ఆరోగ్యం మన చేతుల్లో ,అనే నినాదంతో మహిళల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ సైకిల్ ర్యాలీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, యనమలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, బ్రహ్మకుమారీలు, గణేష్ సర్కిల్ నుండి సత్యమ్మ గుడి వరకు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా యూనిట్ అధికారి కుల్లాయప్ప నాయక్, సిహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్లు లింగా రామ్మోహన్, లక్ష్మానాయక్, రమణయ్య, చంద్రకళ, నాగరత్నమ్మ, రెడ్ క్రాస్ మెంబర్లు రాజా, గోపీ, రమణ డాక్టర్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు

పేదల సేవే యువర్స్ ఫౌండేషన్ లక్ష్యం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

పేదలకు సేవలందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని యువర్స్ పౌండేషన్ అధ్యక్షులు వైకే శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం యువర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో కర్నూల్‌కు చెందిన చక్ర ఆస్పత్రి వారిచే ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని దాసెట్టి ఓబులమ్మ జ్ఞాపకార్థం భర్త దాశెట్టి నారాయణస్వామి, దాశెట్టి సుబ్రమణ్యం ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో కంటి చూపు మందగించిన 100 మందికి కంటి వైద్యనిపుణులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో 50 మందిని శాస్ర బిచికిత్సలకు ఎంపిక చేసినట్టు యువర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకెశ్రీనివాసులు తెలిపారు. అనంతరం డాక్టర్లు కంటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వైకే శ్రీనివాసులు మాట్లాడుతూ యువర్ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల పేదల కోసం ఉచిత కంటీ వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కార్యదర్శి సుంకు సుకుమార్, కోశాధికారి చాంద్ బాషా, సభ్యులు పోలా ప్రభాకర్, రమేశ్ బాబు, కుమారస్వామి, నామాల శ్రీనివాసులు, పిఆర్ఓ జయరాం, శ్రీచక్ర ఆస్పత్రి పిఆర్ఓ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కంటిపరీక్షలు నిర్వహిస్తున్న కంటివైద్యనిపుణులు

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి సూచించారు. పట్టణంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చదువుతోపాటు రాజ్యాంగం, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్‌లో భోజన సదుపాయాల గురించి వార్డెన్ ప్రసన్నకుమారిని విచారించారు. ఈ సదస్సుకు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి

ఉగాదికి గృహప్రవేశాలు జరిగేనా..?

జగనన్న కాలనీలో దిష్టి బొమ్మల్లా దర్శనం ఇస్తున్న పునాదులు

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా... అధికారులు మారినా పేదల సొంతింటి కల మాత్రం నేరవేరడం లేదు. హిందూపురం పురపాలక సంఘంలో గత 15 సంవత్సరాలుగా పేదల సొంతింటి కల కలగానే మిగులుతోంది. వీరితో పాటు గత పట్టణంలో వివిధ పత్రికల్లో, చానల్స్ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు సైతం సొంతింటి కల కలగానే మిగిలింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ల పథకం లక్ష్య సాధనలో వెనుకంజలో ఉంది. ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహ ప్రవేశాలు చేపడతామని అధికార యంత్రాంగం ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. ఉగాది నాటికి 15,450 ఇళ్లు పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా ప్రస్తుతం 6, 824 మాత్రమే పూర్తయ్యాయి. లక్ష్యంలో కనీసం 50 శాతం సైతం పూర్తి చేయలేక పోయారు. గడువు తేదీ నాటికి శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 15, 450 ఇళ్లు పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గతేడాది డిసెంబరులో గృహప్రవేశాలు చేయాలని తొలుత లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు గణనీయంగా పెరగడం, ఇసుక కొరత, ప్రజల్లో కొనుగోలు శక్తి లేకపోవటం వంటి కారణాలు వేధించాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఉగాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికి సకాలంలో బిల్లులు మంజూరు కాక పోవడం, ఇసుక పూర్తి స్థాయిలో లభ్యం కాక పోవడం లాంటి సమస్యలు వెంటాడాయి. హిందూపురం పట్టణంలో 5712 మందిని తొలి విడత ఎంపిక చేశారు. ఇందులో 784 మంది మొదటి, రెండవ ఆప్షన్ల కింద ఇంటి నిర్మాణలను చేపట్టారు. మిగిలిన 4928 మంది లబ్ధిదారులు ప్రభుత్వమే ఇంటిని నిర్మాణం చేసి ఇవ్వాలని కోరారు. దీంతో ప్రభుత్వం బెంగళూరుకు చెందిన న్యూస్ ఏజెన్సీకి పనులను అప్పగించింది. వారు గత రెండు సంవత్సరాలుగా కేవలం పునాదులు వేస్తున్నారే తప్ప ఇంటి నిర్మాణాలు పనులు ఇప్పటికి ప్రారంభించలేదు. విద్యుత్ శాఖ అధికారులు ఒక పక్క విద్యుత్ సరఫరాకు స్తంభాలు నాటారు. ఇప్పటికీ వైరు లాగలేదు. నీటి సౌకర్యాన్ని సైతం ఏర్పాటు చేయలేక పోయారు. దీంతో సొంతంగా నిర్మాణం చేసుకునే వారికి ఇసుకతో పాటు నీరు సైతం అక్కడ దొరక్క ఇబ్బందులతో నిర్మాణాలు వేగవంతంగా జరపడం లేదు. దీంతో పురపాలక సంఘంలో కనీసం వంద గృహాలు పునాదులకే పరిమితం అయ్యాయి.

జిల్లాలో 62716 ఇళ్ల స్థలాలు మంజూరు

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా గృహ నిర్మాణానికి ప్రాధాన్య మిచ్చింది. జిల్లావ్యాప్తంగా జగనన్న కాలనీ

పునాదులు దాటని పేదల సొంతింటి కల

లేఅవుట్లను ఏర్పాటు చేసింది. మొత్తం 62716 మందికి ఇళ్ల పట్టాలను అందించింది. గృహనిర్మాణం కింద ఒక్కో ఇంటికి రూ. 1.80 లక్షలు కేటాయించినట్టు ప్రకటించింది. నివాసయోగ్యం కాని ప్రాంతాలైన కొండలు, గుట్టలు, ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో లేఅవుట్లు కేటాయించడంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలకు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీనికితోడు పట్టణాల్లో ఒక సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం కేటాయించడంతో ఎక్కువ మందిలో ఆశలు నీరుగారిపోయాయి. కొన్ని చోట్ల లేఅవుట్లు కేటాయించి రెండేళ్లు దాటుతున్నా వాటిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. దీంతో నిర్మాణాలకు లబ్ధిదారులు విముఖత చూపారు. దీంతో అధికారులు ఒత్తిడి చేసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ఇప్పుడిప్పుడే మౌలిక వసతులు

లేఅవుట్లలో మౌలిక వసతులు ఇప్పుడిపుడే కల్పిస్తున్నారు. ప్రధానంగా ఇసుక లభ్యత లేకపోడం కూడా ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఇసుక విషయంలో ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. దాని ప్రభావం ఇళ్ల నిర్మాణంపై పడుతోంది. కాలనీల్లో రోడ్లు, కాలువల నిర్మాణ బాధ్యతలను పంచాయతీరాజ్ విభాగానికి అప్పగించారు. ఆర్‌డబ్ల్యుఎస్ బోర్ల తవ్వకాలపై దృష్టిపెట్టింది. విద్యుత్ శాఖ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసే పనిలో పడింది. ఇలా మౌలిక వసతులు కల్పించక ముందే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతుండడంతో చాలామంది లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. జిల్లాలో వేలాది మంది లబ్ధిదారులు ఇప్పటికీ తమ నిర్మాణాలకు పునాదులు కూడా వేయలేదు.

జిల్లాలో పూర్తి అయినవి 1974 గృహాలే

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 62, 716 మందికి ఇళ్ల స్థలాలను కేటాయించారు. అయితే ఇప్పటి వరకు పూర్తి చేసినవి 1974 మాత్రమే అని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అయితే ఈ నెల 22న ఉగాది నాటికి 15,450 గృహ ప్రవేశాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వివిధ దశలో 6824 గృహాలున్నాయి. ఇంకా 8626 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉంది. ఈ లెక్కన రోజుకు సుమారు 432 ఇండ్లు పూర్తి చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యంతో గృహప్రవేశాలు జరుగుతాయి. లేదంటే గత టిడిపి ప్రభుత్వంలో గోడలు కట్టి గృహ ప్రవేశాలు చేసినట్లు చేయాల్సి ఉంటుంది.

జగనన్న కాలనీలో పునాదులు కూడా వేయని దృశ్యం

నేరాలు ఘోరాలు

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ధర్మవరం టౌన్ : రైలు నుంచి ప్రమాదవ శాత్తు జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ధర్మవరం సమీపంలోని గుట్టకిందపల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. రైల్వే జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాలు... ధర్మవరం-చిగిచెర్ల మధ్యగల గుట్టకిందపల్లి సమీపంలో గొల్లపల్లి అండర్ గ్రౌండ్ రైల్వే ట్రాక్ పక్కన 55-65 వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు రైల్వేపోలీసులకు సమాచారం అందజేశారు. వారు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. రైలు నుండి జారిపడి మతిచెంది ఉండవచ్చని భావించారు. మృతుని వివరాలు తెలిస్తే 9440627640,9440552808, 9440627639 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

విధులకు ఆటంకం కలిగించిన నలుగురిపై కేసు

రొద్దం : రెవెన్యూ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని కలిపి పంచాయతీలోని మరవపల్లి గ్రామంలో కొంతమంది బొగ్గును తరలిస్తున్నారన్న విషయం తెలుసుకున్న కలిపి విఆర్ఒ ఫయాజ్ విఆర్ఎలను ఘటనాస్థలానికి పంపాడు. దీంతో విఆర్ఎలు బొగ్గు తరలించే వారిని అడ్డుకున్నారు. దీంతో బొగ్గుతరలింపుదారులు విఆర్ఎల పట్ల దురుసుగా వ్యవహరించారు. తాము ఫారెస్ట్ వారితో పర్మిషన్ తీసుకుని తరలిస్తున్నామని అడ్డగించడానికి మీరెవరని దుర్భాషలాడినట్లు విఆర్ఎలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమస్యకు కారకులైన అశోక్ చౌహన్, సూరజ్, సుభాన్, అమీర్ ఖాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

వ్యకి ఆత్మహత్య

రొద్దం : మండలంలోని గోనిమేకలపల్లికి చెందిన వ్యక్తి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన వెంకటేష్(30)కు కుమార్తె, కుమారుడు మృతిచెందడం, ఆయన భార్య కూడా దూరంగా ఉండటంతో మానసిక వేదనకు గురయ్యేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

48 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఆత్మకూరు : అక్రమంగా సేకరించి కర్నాటకకు తరలిస్తున్న 48 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న అశోక్ లెయిలాండ్ వాహనాన్ని, డ్రైవర్‌ను పట్టుకుని ఆత్మకూరు పోలీసులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌ఛార్జి ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ రామారావు, డిసిటిఒ విజయలక్ష్మి సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆత్మకూరు మండలం, వడ్డిపల్లి గ్రామం వద్ద వాహనంలో తరలిస్తున్న 48 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. ఆత్మకూరు మండలం సిద్దరాంపురం గ్రామానికి చెందిన సుధాకర్, హరికృష్ణలను నిందితులుగా గుర్తించారు. అనంతపురం చుట్టు పక్కల స్థానిక బిందెల కాలనీ, గుత్తి రోడ్డు, తదితర ప్రాంతాల్లో రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు బియ్యం సేకరించి కర్నాటక రాష్ట్రంలోని పావగడ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతుని సోదరుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి : కుల ధ్రువీకరణ పత్రం విషయంలో శనివారం రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో మృతి చెందిన జమ్మన్న కుటుంబానికి న్యాయం చేయాలని అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఆదివారం ధర్నా చేశారు. జమ్మన్న మృతదేహానికి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని వాహనంలో తరలిస్తుండగా స్థానిక గాంధీ కూడలిలో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ధర్నా చేశారు. వాహనాన్ని అడ్డుకుని రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. మృతుడి సోదరుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు అతన్ని వారించి అక్కడి నుంచి పంపివేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. జమ్మన్న మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు కల్పించుకుని ఆందోళకారులను చెదరగొట్టారు. పోలీసుల బందోబస్తు మధ్య జమ్మన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

గడ్డివామి దగ్ధం

తాడిపత్రి రూరల్ : వరి గడ్డివామి దగ్ధమై రూ 50 వేలు నష్టం సంభవించిన సంఘటన తాడిపత్రి రూరల్ మండలం పెద్దపొడమల గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రైతు మంగలి చిన్న నారప్ప వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పశువుల మేత కోసం రైతుల దగ్గర ఎకరా రూ.10 వేలు చొప్పున ఐదు ఎకరాల గడ్డిని కొని వామి వేశాడు. ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివామికి నిప్పంటించారు. స్థానికులు మంటలను ఆర్పివేసేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. గడ్డివామి దగ్ధానికి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

బాధిత రైతుకు న్యాయం చేయాలి : పెద్దపొడమల గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల గడ్డివామి దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన రైతు మంగలి చిన్న నారప్పను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అదే తరహాలో చిన్న పొడమల గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్‌కు చెందిన జొన్న కంకులను కాల్చివేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు, పోలీసులు నిప్పు పెట్టి రైతులను నష్టపెట్టే వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

75శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు

బత్తలపల్లి : వేసవిలో పశుగ్రాస సమస్యలు తలెత్తకుండా సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు పశువైద్యాధికారి గురునాథ్‌రెడ్డి తెలిపారు. 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు బత్తలపల్లి పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. 75 శాతం సబ్సిడీ పోను ఐదు కేజీల ప్యాకెట్‌కు రూ.115లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బోరు బావులు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎన్ఎంయు రామ్మోహన్‌కు నివాళి

ధర్మవరం టౌన్ : నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) వ్యవస్థాపకుడు రామ్మోహన్ 18వ వర్ధంతి వేడుకలను ఎన్ఎంయు నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రామ్మోహన్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామ్మోహన్ 38 సంవత్సరాలు ఎన్ఎంయూ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఏకైక నాయకుడన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు డిపో ప్రసిడెంట్ ప్రభాకర్, కార్యదర్శి మధుసూదన్. సత్యసాయి జిల్లా జిల్లాకార్యదర్శి షబ్బీర్, రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప, సీనియర్ నాయకుడు నాగశేఖర్, దుర్గాప్రసాద్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తలమర్లప్ప స్వాముల పూజ

ధర్మవరం టౌన్ : మండలంలో గొట్లూరు గ్రామంలో కురుబల ఆరాధ్యదైవమైన గొట్లూరు తలమర్లప్ప జలధి పూజ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అతకల్లప్ప, కుర్లపల్లయ్య, గొల్లపల్లయ్య, మరూరుపల్లెలప్పస్వామి, ధర్మవరమప్ప, స్వాములకు ఆదివారం తలమర్లప్ప గుడికట్టు గౌడ్లు, పూజారప్పగార్లు, కోలికాళ్ల బాలివారు, అలుగువారు కాపుల ఆధ్వర్యంలో ఘనంగా జలధిపూజ కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి ప్రతిమలకు విశేషపూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బీకే పార్థసారథి, ఉపాధ్యక్షులు కుణుతూరు వేణుగోపాల్‌రెడ్డి,, కురుబసాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ గంగులకుంట రమణ, కమతం కాటమయ్య, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకుమధుసూదన్‌రెడ్డి, ఎంపీ గోరంట్లమాధవ్ తదితరులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

11 నుంచి హజరత్ మస్తాన్‌వలీ ఉరుసు

కొత్తచెరువు : కొత్త చెరువులో హజరత్ సయ్యద్ షా మస్తాన్‌వలి 120 ఉరుసు మహోత్సవ వేడుకలు ఈనెల 11వ తేదీ నుండి 13 వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ మేనేజర్ అతవుర్ రహిమాన్ తెలిపారు. 11వ తేదీ సాయంకాలం చాదర్ గలాఫ్ ఎక్కించుట, రాత్రి 10 గంటలకు పకీరుల డబ్బులతో పూల చాందిని తో గంధపు పూజ జరుగుతుందని చెప్పారు. 12న దీపారాధన, 13న జియారత్తు ఖవ్వాలి పాటల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఉత్సవాల్లో హిందూ ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు..

ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

రొద్దం : మహాత్మా జ్యోతి బాపులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-2024 వ సంవత్సరానికి గాను ఐదవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రొద్దం పాఠశాల ప్రిన్సిపల్ పి.గోపాలపెలిపారు. విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఎంపికైన వారి సీట్లు కేటాయింపు జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం కొరకు 9866931548, 8317309736 ఫోన్‌నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పిఇటి జిల్లా కార్యవర్గం ఏర్పాటు

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లా ఆర్ట్స్ క్రాఫ్ట్, పిఇటి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేసినట్లు కాంట్రాక్టు ఉద్యోగులు తెలిపారు. జిల్లాలో పిఇటిల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో జిల్లా ఆర్ట్స్ క్రాఫ్ట్, పిఇటిల నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఎన్ చంద్రమోహన్ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా సాంబశివ, కోశాధికారిగా అలీ జాన్, సహాయ కార్యదర్శిగా నాజ్‌నిన్ బేగం, పద్మ కుమారి, భావన్నను ఎన్నుకొన్నారు. కమిటీ సాధారణ సభ్యులుగా మరికొందరిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు చెందిన ఆర్ట్స్ క్రాఫ్ట్ మరియు పిఇటిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రమోహన్ చౌదరి మాట్లాడుతూ పది సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో దినసరి కార్మికులుగా తమను గుర్తించిన ప్రభ్వుం కనీస వేతనం కూడా ఇవ్వలేదనానరు. గత, నేటి ప్రభుత్వాలు తమకు న్యాయం చేయలేదని ఎన్ని మార్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని వాపోయారు. భవిష్యత్తులో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి తమ హక్కులు సాధించుకోవడానికి జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

పెనుకొండ సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

విలువలతో కూడిన విద్య అవసరం

ప్రజాశక్తి -పెనుకొండ

విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని పెనుకొండ సబ్ కలెక్టర్ కె. కార్తీక్ పేర్కొన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జైన్ పాఠశాలల 36వ వార్షికోత్సవంను విద్యాసంస్థల అధినేత యు. శ్రీనివాసులు, కరస్పాండెంట్ మంజువాణి ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనుకొండ సబ్ కలెక్టర్ కె. కార్తీక్, డి వై ఈ ఓ రంగస్వామి, కర్నాటక బ్యాంక్ మేనేజర్ దీపిక, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వర రావు, నేషనల్ హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ట్ అబ్జర్వర్ జాన్ ప్రియనాథ్, జాబిలి మాసపత్రిక సంపాదకులు జాబిలి జయచంద్ర, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కె. కార్తీక్ మాట్లాడుతూ విద్యతో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చున్నారు. విద్యార్థి దశ నుండే కష్టపడి చదవాలన్నారు. చదువు తో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు రాణించాలన్నారు. పోటీ తత్వం అలవరచుకోవాలన్నారు. అనంతరం ఆటల పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సృజన, సాయి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు

ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనదారులపై పక్కాగా చర్యలు చేపట్టాలని ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. గత నెలలో రహదారి భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లా వ్యాప్తంగా డ్రంకన్ డ్రైవ్ కేసులు 1498, ట్రిపుల్ రైడింగ్ కేసులు 4,887, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేసిన వారిపై 17,831, సీటు బెల్టు ధరించని వారిపై 1623, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై 751, రికార్డులు లేని వాహనాలపై 12,977, రాంగ్ పార్కింగ్ 6321, సెల్ ఫోన్ డ్రైవింగ్ 930, ఓవర్ స్పీడ్ 100, ఓవర్ లోడ్ 1583, ఇతర ఉల్లంఘనలు 5,279 మొత్తం కలిపి 53,780 కేసులు నమోదు చేసి ఫైన్లు విధించారు. రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. రోడ్డు భద్రతా నిబంధనల్లో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడుపరాదన్నారు. వన్ వేలో వెళ్లకూడదన్నారు. నో పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్, తదితరాలను ఉపయోగించ కూడదన్నారు. అధిక వేగంతో వెళ్లరాదని, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదన్నారు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ప్రయాణించ కూడదన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదన్నారు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ -100 లేదా జిల్లా పోలీసు వాట్సాప్ నంబర్ 9989819191 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జిల్లాస్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని వాసవి విన్నర్స్ పాఠశాలలో ఆదివారం అండర్ 11, 13, 17 జిల్లా స్థాయి ఓపెన్ బాలికల చెస్ చాంపియన్‌షిఫ్-2023 ఎంపిక పోటీలు జరిగాయి. రాష్ట్ర స్థాయి అండర్-11, 13, 17 ఓపెన్, బాలికల విభాగాల్లో చెస్ పోటీలకు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్, బాలికల విభాగాల్లో గెలుపొందిన 12మంది క్రీడాకారులు త్వరలో జరగనన్ను రాష్ట్ర స్థాయి అండర్-11, 13, 17 పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు శ్రీ సత్య ఎ సాయి జిల్లా చెస్ అడ్-హక్ కమిటీ కన్వీనర్ నాగార్జున, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రఘురాం, టోర్నమెంట్ డైరెక్టర్ ఆరీఫుల్లా ఖాన్, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ మల్లికార్జునలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు తెలుగుయువత సంఘీభావం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుయువత నాయకులు నారాలోకేష్ పాదయాత్రకు తమ సంఘీభావం తెలిపారు. లోకేష్ పాదయాత్ర ఆదివారం చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం జ్యోతినగర్ (పులిచర్ల మండలం) విడిది కేంద్రం నుంచి ఆదివారం ప్రారంభమైంది. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో పుట్టపర్తి తెలుగు యువత నాయకులు లోకేష్‌కు భారీ గజమాలతో సంఘీభావం తెలిపి యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి కార్యకర్తలతో కలసి నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొనడానికి వచ్చానని చెప్పారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర యువత అంతా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, నాయకులు మహేష్ రెడ్డి, సుధాకర్, బేకరి నాయుడు, రవి, రాజశేఖర్, భాస్కర్, ఉపేంద్ర, శ్రీనివాసులు, నరసింహులు, సూర్య, వెంకటరాముడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో పుట్టపర్తి తెలుగుయువత నాయకులు

ఎన్ఎంయు రాష్ట్ర నాయకులకు సన్మానం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఎన్ఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన హరిమోహన్, రమణను కదిరి డిపో ఉద్యోగులు నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన సమావేశంల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ లోకి కదిరి డిపో కు చెందిన అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్, అసిస్టెంట్ డిపో క్లర్క్ ఎన్.వి.రమణలను తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని ఎన్ఎంయుఏ కార్యాలయం లో రీజినల్ కమిటీ, డిపోకమిటీ, గ్యారేజి కమిటీ నాయకులు వారిని సన్మానించారు. కదిరి నుండి రాష్ట్ర కమిటిలో ఏకంగా ఇద్దరికి ఉపాధ్యక్షులుగా ఎన్నికోవడం ఇదే ప్రథమమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజినల్ అధ్యక్షులు అశ్వర్థమయ్య, ప్రభాకర రెడ్డి, డిపో నాయకులు ఉత్తన్న, ఓబులేసు, నారాయణస్వామి, జీవ్లానాయక్, బైరిశెట్టి, రమేష్ బాబు, గోపాల్ నాయక్, అజీజ్, మల్లికార్జున, రామ్మోహన్, సోమశేఖర్, శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర నాయకులను సన్మానిస్తున్న ఉద్యోగులు

అనంత జెఎన్‌టియుకు 76 ఏళ్లు

29న కళాశాల వార్షికోత్సవం
ప్రిన్సిపల్ ఆచార్య పి.సుజాత

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పడి 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈనెల 29వ తేదీన కళాశాల వార్షికోత్సవం పూర్వవిద్యార్థులు, అతిథులు సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఆచార్య పి.సుజాత తెలిపారు. ఆదివారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఎంతో కీర్తి ప్రతిష్టలు సాధించి ఎంతో మంది విద్యార్థుల భావి జీవితాలకు బాటలు వేసిందన్నారు. తన మీద నమ్మకం ఉంచి ప్రిన్సిపల్‌గా నియమించి కళాశాల అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న ఉపకులపతి ఆచార్య రంగజనార్ధనను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విద్య, పరిశోధన, క్రీడలు ఇలా అన్ని రంగాల్లో యూనివర్సిటీ, పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో అభివృద్ధి జరుగుతోందన్నారు. కళాశాల 76వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా వారం రోజుల ముందుగా ఈనెల 21వ తేదీ అథ్లెటిక్ మీట్ ప్రారంభిస్తామన్నారు. ఈ వారం రోజులు పాటు వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. యాడ్ 3 విధంగా ఈనెల 28వ తేదీ ఇంజనీరింగ్ కళాశాలలోని అన్ని విభాగాల్లో విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించడానికి, ప్రదర్శన కోసం ఉదయం టెక్ ఫెస్ట్, సాయంత్రం స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తామని చెప్పారు. క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు బహుమతులను ఉపకులపతి చేతుల మీదుగా అందజేస్తామని చెప్పారు. 29వ తేదీ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కోసం కమిటీలు వేశామని తెలిపారు. వాటిని వైస్ ప్రిన్సిపల్ పర్యవేక్షణ చేస్తున్నారని పేర్కొన్నారు.

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE, HINDUPUR

O. P. No. 513 /2019

Between:-
P.S.Asif Basha ...Plaintiff
And
D.Nagaraju and others ...Defendants

To,
1.D.Nagaraju S/o Late L.Venkataramanappa, Hindu, aged 38 years, Business,
2.G.Shanthamma W/o Late. G.Adinarayana, Hindu, aged 43 years,Business, D.No.4-20, Main road, Nandivaripalli, Sunnampalli, O.D.C. Mandal,
3.Laksmidevi W/o Kristappa, Hindu, aged 56 years, House wife,
4.D.Mahesh S/o Late.D.Papanna, Hindu, aged 33 years, Business, No.3 and 4 are R/o P.Sadlapalli Village, Pulamathi Post, Lepakshi
5.G.Laksminarayana S/o Late. G.Venkatesh, Hindu, aged 34 years, Cultivation,
6.G.Ramesh S/o Late. G.Venkatesh, Hindu, aged 39 years, Cultivation, No.5 and 6 are R/o M.Beerepalli Village, Hindupur Mandal,
7.Alivelamma W/o Late.G.Govindappa, Hindu, aged 45 years, House wife,
8.G.Maruthi S/o Late.G.govindappa, Hindu, aged 40 years, Business, No.7 and 8 are R/o Door No.1-70-1, B.C.Colony, Beerepalli Village, Bandarlapalli, Anantapuramu Distrcit.
9.Gonaguntla Rajeswari W/o Gonaguntla Jayaram Chowadary, Hindu, aged 44 years, Door No.7-44, Arepeta, Madakasira Village and Mandal,
10.Bheemineni Laksminarayana S/o Venkatshulu ,Hindu, aged 44 years, Door No.12-5-26, Ubbayappaveedhi, Kota, Hindupur Town.

SUMMONS TO DEFENDANTS No.1 to 10

Please take Summons that the Plaintiff filed a suit against You for declaration of the suit property. You may attend the court on 15-03-2023 at 10.30 A.M. either in person or through an Advocate, If, you failed to do so, the matter will be decided an ex-parte.

(By the order of the court)
(K.NAGAPPA)
ADVOCATE FOR PLAINTIFF HINDUPUR